And

The National Judicial Appointments Commission Bill, 2014, as passed by the Houses of Parliament.

(ii) Relevant debates of Lok Sabha and Rajya Sabha.

Item No.III: All the papers are deemed to have been placed on the Table:

**సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు**

A Copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 5th November, 2014.

MR. CHAIRMAN: Item No.IV –

## 2014-2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై మొదటి రోజు సాధారణ చర్చ

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2014-2015

Now, Sri D. Srinivas will initiate discussion on the Budget.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఇదొక చారిత్రాత్మకమైన ఘట్టం. తెలంగాణా ఆవిర్భవించిన తరువాత మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలలో బడ్జెట్‌పైన చర్చను మొదలుపెట్టే అవకాశం లభించినందుకు ఎంతో ఆనందపడుతున్నాను, గర్వపడుతున్నాను. ఎన్నో దశాబ్దాల పోరాట ఫలితమిది. తెలంగాణాలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షల లక్ష్యమిది. రైతులు, కూలీలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, యువకులు, న్యాయవాదులు, పిల్లలు, పెద్దలు ఒక్కరేమిటి తెలంగాణాలోని ప్రతి ఒక్కరి సమిష్టి పోరాట ఫలితమిది. వందలాది మంది యువకుల ఆత్మబలిదానాలు చూసి చలించిపోయిన శ్రీమతి సోనియా గాంధీ గారు ధృఢ నిర్ణయం తీసుకుని సాకారం చేసిన తెలంగాణా ప్రజల చిరకాల స్వప్నమిది. ఈ చారిత్రాత్మక సందర్భంలో తెలంగాణా రాష్ట్ర మొట్టమొదటి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినందుకు మిత్రుడు, సహోదరుడు, తెలంగాణా తొలి ఆర్థిక శాఖామంత్రి, సౌమ్యుడు శ్రీ ఈటెల రాజేందర్ గారిని అభినందిస్తున్నాను. కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టిన డా.టి. రాజయ్య గారిని కూడా హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. కానీ, ఏ మాటకామాట చెప్పుకోవాలి. తెలంగాణా రాష్ట్రం కోసం ఎదురు చూసినట్లే, తెలంగాణా బడ్జెట్ కోసం కూడా ఎదురు చూడవలసి వచ్చింది. ఏదేమైనా 5 నెలల తరువాత పది నెలల కొరకు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడమంటే మాటలు కాదు. ఇది అందరివలన అయ్యే పని కూడా కాదు. ఈ ఆర్థిక విన్యాసాన్ని అవలీలగా చేసినందుకు ఆర్థిక శాఖామంత్రి గారిని అభినందించాల్సిందే. తెలంగాణా ప్రజలకు ఇమానం ఎక్కువ. అధ్యక్షా, ఆ విషయం తమకు బాగా తెలుసు. ఎవరైనా ఏ చిన్న మేలు చేసినా తలచుకోకుండా ఉండరు. అలాంటిది ఈ రాష్ట్ర తొలి బడ్జెట్ ప్రవేశ పెడుతున్న చారిత్రాత్మక సందర్భంలో ఈ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రధాన కారణమైన శ్రీమతి సోనియా గాంధీ గారిని కనీస ధర్మంగానైనా ప్రస్తావించకపోవడం తెలంగాణా సంస్కృతికి విరుద్ధమని చెప్పక తప్పదు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానమప్పుడు కూడా ఈ ప్రస్తావనను మేము తెచ్చాము. ముఖ్యమంత్రిగారు ఆరోజు సోనియాగాంధీ గారి వల్ల తెలంగాణా వచ్చింది ఆవిడ తప్ప ఎవరు ఆ స్థానంలో ఉన్నా తెలంగాణా వచ్చేది కాదు అని చాలా రకాలుగా అభినందనలు తెలియచేశారు. మరేదైనా సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా ఈ అంశాన్ని పొందుపరుస్తామన్నారు గానీ, ఈ రోజు లేకపోవడం చాలా బాధాకరమైన విషయం.

అధ్యక్షా, ఈ బడ్జెట్ విషయానికివస్తే, 23 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ఆర్థిక శాఖామంత్రి స్వర్గీయ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు 1956-57వ సంవత్సరంలో 23 బీ కోట్ల రెవెన్యూ రాబడితో రాష్ట్ర తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. పది జిల్లాల తొలి తెలంగాణా రాష్ట్ర తొలి బడ్జెట్‌ను ఆర్థిక శాఖామంత్రి శ్రీ ఈటెల రాజేందర్ గారు పది నెలలకే రూ.80వేల కోట్ల రెవెన్యూ రాబడితో మన తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత దక్కించుకున్నారు. మరోవైపు 13 జిల్లాల నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు రూ.92వేల కోట్ల రెవెన్యూ రాబడితో ఆ రాష్ట్ర తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నడుస్తున్నదని భావిస్తున్నాను. ఇది చాలా సంతోషకరమైన విషయం. అయితే, ఇన్ని సంవత్సరాల బడ్జెట్ వేరు. మన కలల సాకారపు తెలంగాణా రాష్ట్ర తొలి బడ్జెట్ వేరు. ఇందులో

ప్రతి పైసా పరమాత్మతో సమానం. ప్రభుత్వం ఖర్చుపెట్టే ప్రతి రూపాయిలో మూడు సింహాల బొమ్మతోపాటు తెలంగాణా అమరవీరుల ఆశయాలు కూడా కనిపించాలి. ఖర్చుపెట్టే ప్రతి రూపాయి మీద గాంధీజీ చిరునవ్వుతోపాటు తెలంగాణా ప్రజల ఆకాంక్షలు కూడా కనపడాలి. ప్రభుత్వం ఖర్చుపెట్టే లక్ష కోట్ల రూపాయలతో నాలుగు కోట్ల తెలంగాణా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి. అప్పుడే మీ లక్ష కోట్ల బడ్జెట్ లక్ష్యాన్ని సాధించగలుగుతుంది. అవినీతికి అలసత్వానికి, నిర్లక్ష్యానికి, ఆడంబరాలకు తావు లేకుండా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెట్టాలి. ఒక ముసలవ్వ తన పెన్షన్ డబ్బులను ఎంత జాగ్రత్తగా వాడుకుంటుందో, ఒక తెలంగాణా సగటు గృహిణి తమ సంపాదనను అవసరమైన మేరకు ఏ విధంగా ఖర్చు పెట్టుకుంటుందో ఈ సొమ్మును కూడా అలాగే ఖర్చుపెట్టాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మా చెల్లెమ్మ ఆర్థిక మంత్రిగారి సతీమణి శ్రీమతి జమున గారు తన ఇంటి ఆర్థిక వ్యవహారాలను ఎంత సమర్థవంతంగా నిర్వహిస్తుందో, మన తొలి సంవత్సరపు తెలంగాణా రాబడిని కూడా మంత్రిగారు అంతే చక్కగా ఖర్చు పెట్టాలని కోరుతున్నాను, ఆశిస్తున్నాను. ప్రజలు తమ కాళ్ల మీద తాము నిలబడి, గౌరవప్రదమైన జీవితం గడిపేలా చేయగలిగినప్పుడే ప్రజా ప్రభుత్వాలకు అర్థముంటుందన్న విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. ఈ పనిలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వానికి అన్ని పక్షాలు మద్దతునివ్వవలసిందే. అందుకే ప్రతిపక్ష నాయకుణ్ణి కాబట్టి తప్పులు వెతికి మరీ విమర్శించాలి అనే దృక్పథంతో నేను మాట్లాడడం లేదు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి దోహదపడే విధంగా కొన్ని కార్యక్రమాలను చేపట్టినందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను.

చెరువుల పునరుద్ధరణ, దళితులకు మూడెకరాల భూమి, వాటర్ గ్రిడ్స్, విత్తన భాండాగారం, గ్రీన్ హౌస్ కల్టివేషన్, ప్రభుత్వాసుపత్రులను మెరుగుపరచడం, పారిశ్రామిక అభివృద్ధి, విద్యుత్తు, రహదారులు, హరితహారం, గృహనిర్మాణం మొదలైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిచ్చారు. అయితే, వాటికి తగ్గట్లుగా కేటాయింపులు జరిగినట్లు నేను భావించడం లేదు. వీటితోపాటు పెన్షన్లు, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టడాన్ని అభినందించాల్సిందే. అయితే, ప్రతి ప్రభుత్వం యొక్క వార్షిక బడ్జెట్‌లోనూ అటూ, ఇటూగా ఇవన్నీ ఉంటాయి. నూతన రాష్ట్ర తొలి బడ్జెట్ అంటే ఎంతో విప్లవాత్మకంగా, అభివృద్ధి దాయకంగా ప్రగతి చక్రాన్ని పరిగెత్తించేదిగా ఉండాలి. ఆర్థిక వేగం ఉంటేనే అభివృద్ధి సాకారమవుతుంది. మొన్నటివరకూ తెలంగాణా రాకుండానే పోతామేమో అనుకునే పెద్దలకు వారి జీవిత కాలంలోనే అసలైన తెలంగాణాను, రత్నాల తెలంగాణాను చూపించేలా మరింత వేగవంతంగా పనిచేయాల్సి ఉంటుంది. ఇక పర్ క్యాపిటా ఇన్‌కం విషయానికి వస్తే, 2013-14లో మన దేశ తలసరి ఆదాయం రూ.74,900లు ఉంటే మన తెలంగాణా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.93,150లు ఉన్నట్లుగా ఆర్థికమంత్రి వెల్లడించారు. జాతీయ తలసరి ఆదాయం కన్నా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.19వేలు ఎక్కువ. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని ఇవ్వడమే కాకుండా ఇచ్చేటప్పుడే బంగారు తెలంగాణాను ఈ ప్రభుత్వం చేతుల్లో పెట్టింది. దీనిని రత్నాల తెలంగాణాగా మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది, అందుకు మా సహకారం ఉంటుంది. తెలంగాణాలోని పది జిల్లాలలో 9 జిల్లాలు కేంద్రప్రభుత్వం ప్రకటించిన వెనుకబడిన జిల్లాల జాబితాలో ఉన్నాయని ఆర్థిక మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జాబితా నిజానికి extremists ప్రభావిత జిల్లాలవి. ఆ జాబితాలో వాటిని చేర్చడమంటే వెనుకబడినట్లు కాదు. ఆ జాబితాలో ఉన్న జిల్లాలకు అదనంగా కేంద్రప్రభుత్వ నిధులు వస్తాయి. ఉదాహరణకు మన తెలంగాణాలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉన్న జిల్లా వరంగల్ జిల్లా. ఇది కూడా యు.పి, బీహార్, జార్ఖండ్ ఇంకెన్నో రాష్ట్రాల తలసరి ఆదాయం కంటే ఎక్కువ. పట్టణాలు, గ్రామాల తలసరి ఆదాయంలో తేడాలు ఉండడమనేది సహజమే. మాట్లాడితే బంగారు తెలంగాణా చేస్తామని అంటున్నారు గానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మనకు రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికీ అయిదు నెలల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా మనం మంచి పొజిషన్‌లో ఉన్నామనే విషయాన్ని మనం గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. 1993-94 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.15,502లు ఉంటే 2004వ సంవత్సరం నాటికి కూడా రూ.23,448కి పెరిగింది. అంటే పది సంవత్సరాలలో రూ.7,906లు మాత్రమే పెరిగింది.

2014 నాటికి రూ.89,000లకు పెరిగింది. అంటే పది సంవత్సరాలలో రూ.65,766లు పెరిగింది. అంటే 9 బీ సంవత్సరాల తెలుగుదేశం పాలనలో మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ.7,906లు పెరిగితే, పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రూ.65,766లకు పెరిగింది.

ఈ తేడాను గమనించవలసిన అవసరమున్నదని నేను మనవి చేస్తున్నాను. రాష్ట్ర విభజన తరువాత గణాంకాల ప్రకారం జాతీయ తలసరి ఆదాయం రూ.74,000లు ఉంటే తెలంగాణా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.93,000లుగా ఉన్నది. అంటే రూ.19,000 ఎక్కువగా ఉన్నది. మరి మన రాష్ట్రం వెనకబడిందని ఎలా అంటారు? ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేస్తే .....

శ్రీ కె. తారకరామారావు : ఆర్థికమంత్రిగారు బడ్జెట్ ప్రసంగంలో చెప్పిన విషయం ఏమిటంటే – తెలంగాణాలోని హైదరాబాదు జిల్లాను మినహాయిస్తే మిగతా 9 జిల్లాలను కేంద్ర ప్రభుత్వం BRGF జిల్లాలుగా గుర్తించింది. అంటే Backward Region Grant Fundను ఇచ్చే జిల్లాలుగా వెనుకబడిన జిల్లాలుగా గుర్తించింది. గౌరవ సభ్యులు extremist affected జిల్లాలగురించి చెబుతున్నారు. IAP ( Integrated Action Plan) క్రింద గుర్తించిన జిల్లాలు వేరు. ఆఖఉః క్రింద గుర్తించిన జిల్లాలు వేరు. వెనుకబాటుకు ప్రాతిపదికగా కేంద్రప్రభుత్వం తీసుకుంటున్నది బ్యాక్‌వర్డ్ జిల్లాలుగా గుర్తించినవాటి గురించి ఆర్థికమంత్రిగారు చెప్పారు తప్ప ఎవరినీ కించపరచాలనో, ఇతర ప్రభుత్వాలను కించపరచాలనో కాదు. ఇంకా బాగా చేసుకోవాలనే మంచి స్ఫూర్తితో తీసుకోవలసిన మాటను దయచేసి వక్రభాష్యం చెప్పవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, వారు చెప్పినదానికి నేను చెప్పినదానికి తేడా లేదు. నేను చెప్పినదేమంటే ఇవి వెనుకబడిన జిల్లాలు కావు, ప్రత్యేక పరిస్థితులలో కేంద్రప్రభుత్వం గుర్తించింది. నేను చెప్పవచ్చో చెప్పకూడదో నాకు తెలియదు కానీ, తెలంగాణా పట్ల ఉన్న ఒక చక్కని భావనతో ఈ ప్రాంతం వెనకబడి ఉన్నదని తద్వారా మనకు ఆఖఉః ద్వారా అడిషనల్ ఫండ్స్ రావడమనేది ఈరోజు ఉన్న జ్ఛిుజ్టూజిడ్ఠిరుఘౌటఞఇజ్ఛిట్చ గురించి నేను చెబుతున్నాను. అంతేగానీ, ఆర్థిక మంత్రిగారిని, గాని ఈ బడ్జెట్‌లో పాలుపంచుకున్నవారిని గానీ కించపరచే ఉద్దేశ్యం ఏ మాత్రం లేదు. నేను చెప్పేదేమంటే, we are definitely a developed State. 9 జిల్లాలు కూడా బాగున్నాయి. అదే మాట రామారావుగారు కూడా చెబుతున్నారు. Indicator is normally per capita income. మన జిల్లాలో ఉన్న పర్‌కాపిటా ఇన్‌కం వేరే ఇతర రాష్ట్రాల కంటే కూడా మెరుగైన స్థితిలో ఉంది.

సాధారణంగా అర్బన్ ప్రాంతానికి, రూరల్ ప్రాంతానికి ఖచ్చితంగా తేడా ఉంటుంది. ఏ రాష్ట్రంలోనైనా అంతే ఉంటుంది. ఇప్పటికీ కూడా భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న వంద జిల్లాలలో మన రాష్ట్రంలోని పది జిల్లాలు కూడా ఉన్నాయి. ఈ ఘనత ఎవరిది? 2004-2005వ సంవత్సరంలో 29.6 శాతం పేదరికం ఉంటే 2011-12 సంవత్సరాల నాటికి 9.2కి తగ్గిపోయింది. ఇది నేను చెబుతున్న లెక్క కాదు. 2012-13 గణాంకాలపైన ఆర్‌బిఐ పబ్లిష్ చేసిన హ్యాండ్‌బుక్‌లో ఉన్నది. అధ్యక్షా, ఇది నేను తమకు పంపిస్తాను.

ఒక దశాబ్దం కన్నా తక్కువ సమయంలో పేదరికాన్ని ఇంతగా తగ్గించగలిగిన మరో రాష్ట్రం లేదు. Rangarajan Commission on poverty, Tendulkar Committee Report on poverty కూడా ఇలాగే వెల్లడించాయి. RBI Report కూడా ఇదే విధంగా వెల్లడించింది. 20 సూత్రాల కార్యక్రమం అమలులో దేశంలో 23వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం 2012-13వ సంవత్సరంలో మొదటి స్థానానికి చేరుకుందంటే చాలా గర్వించాల్సిన విషయం. 2004-14 సంవత్సరాల మధ్య కాలంలో ఎలాంటి పన్నులు పెంచకుండా మన రాష్ట్రం అమితమైన ఎకనామిక్ గ్రోత్‌ను, జిఎస్‌డిపిని సాధించింది. ఇలా పెంచుకున్న ఆర్థిక ప్రగతిలో వచ్చిన ఆదాయాన్ని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల మీద ఖర్చుపెట్టడం ఆరోగ్యశ్రీ, మార్కెట్‌లో కిలో బియ్యం రూ.25లు ఉన్నప్పుడు ప్రభుత్వం రూపాయికి కిలో బియ్యం ఇవ్వడం, పెన్షన్లు, బలహీన వర్గాలకు పక్కా ఇళ్ల నిర్మాణం, విద్యార్థులకు ఫీజు రీయింబర్సుమెంటు మొదలైన ఎన్నో కార్యక్రమాలను చేశాము. రాష్ట్ర జనాభాలో దాదాపు 80 శాతం జనాభాకు లబ్ధి చేకూరేలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను 2004 నుండి 2014 మధ్య కాలంలో చేసి చూపించాము. అందువల్లనే దేశంలో మిగతా అన్ని రాష్ట్రాలకన్నా మన రాష్ట్రంలో పేదరికం గణనీయంగా తగ్గింది. 2005-10 సంవత్సరం నాటికి రాష్ట్ర ఆర్థిక స్థితి వృద్ధిరేటు సగటున 10.5శాతం నమోదు కాగా, 2012-13 నాటికి అది 4.5 శాతానికి పడిపోయిందని పారిశ్రామిక రంగంలో కనిపించిన ప్రతికూల వృద్ధి రేటు దీనికి కారణమని ఆర్థిక మంత్రి అన్నారు. కానీ, గత రెండేళ్ళలో దేశంలోని ఉత్పత్తి రంగం దెబ్బతిన్న కారణంగా దేశంలోని జిడిపి గ్రోత్ కేవలం నాలుగు శాతానికి మాత్రమే ఉంది. కానీ, అధ్యక్షా, 2004-05; 2012-13 సంవత్సరముల మధ్య తొమ్మిది సంవత్సరాల కాలంలో గుజరాత్ రాష్ట్రం 9.76 యావరేజ్ శాతం కాగా, జిఎస్‌డిపి గ్రోత్ రేట్ సాధిస్తే, మన రాష్ట్రం అదే కాలంలో 10 శాతాన్ని సాధించింది. ఆర్థిక మంత్రిగారు ఈ విషయాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి.

12.40 మ. Fiscal Management - రాష్ట్ర జనాభాలో 80శాతం మందికి ప్రత్యక్షంగా మేలు కలిగేలా పన్నులను పెంచకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసినా 2006-2014 సంవత్సరాల వరకు ఎలాంటి రెవెన్యూ లోటు రానీయకుండా సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడిపాం. 1994 నుంచి 2000 వరకు టిడిపి హయాంలో చాలా సమస్యలున్నా పన్నుల మీద పన్నులు వేసి రూ. 21,994/ల రెవెన్యూ లోటు చూపించారు. అదే 2004-2014 సంవత్సరాల మధ్యలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి పన్నులు విధించకుండానే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి కూడా రూ. 10వేల కోట్ల రెవెన్యూ మిగులును సాధించామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వాన్ని నడిపే వారికి చిత్తశుద్ధి ఉంటే లేదా లేకుండా ఉంటే ఎంత తేడా ఉంటుందో మీరే గమనించండి. టిడిపి ప్రభుత్వ హయాంలో financial mismanagement ఎంతో ఘోరంగా జరిగింది. 31.3.1994 నాటికి ఆస్తులు - అప్పుల నిష్పత్తి 1001:100 ఉంటే 31.3.2004 నాటికి టిడిపి పాలకులు 50:100కి దిగజార్చారు. These are all facts and figures. ఆ పేపర్స్ కూడా మీకు అందజేస్తాను. సరైన ఫిస్కల్ మేనేజ్‌మెంటు వల్ల 2004-2014 మధ్య కాంగ్రెస్ హయాంలో ఆస్తులు-అప్పుల నిష్పత్తిని 110:100 స్థాయికి మెరుగుపరచాం. ఏ రకంగా చూసినా తెలంగాణ రాష్ట్రం మంచి ఆర్థిక పరిపుష్టితో ఆవిర్భవి

తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఛత్తీస్‌ఘడ్ నుంచి విద్యుత్ తెచ్చుకునేందుకు వీలుగా సాధ్యమైనంత త్వరలో తగు చర్యలు తీసుకోవాలి. ట్రాన్స్‌మిషన్ లైన్స్ ఏర్పాటు చేయడానికి టైము పట్టేటట్లయితే, if there is a possibility, మనం ఛత్తీస్‌ఘడ్ నుంచి పవర్‌ని యన్‌టిపిసి కి ఇచ్చి, ఇక్కడ యన్‌టిపిసి వాళ్ళు మనకు సబ్‌స్టిట్యూట్ చేసే అవకాశం ఉంటే చాలా వరకు సమస్య పరిష్కారమవుతుంది. వాటర్ గ్రిడ్ పనుల కోసం ప్రతిపాదించిన రూ.2వేల కోట్లతో ఏమి చేయగలరు, ఎలా చేయగలరో స్పష్టత లేదు. ఆ ఆలోచనను అభినందిస్తున్నాం. కానీ దీనికి సత్వరంగా చర్యలు తీసుకోవాలి. ఇది ఒక రోజులో, ఒక సంవత్సరంలో అయ్యేది కాదు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకుని ఆ దిశలో మూవ్ కావలసిన అవసరం ఉంది. ఎందుకంటే మొత్తం పథకానికి రూ.25వేల కోట్లు అవుతుందన్నారు. అది పూర్తి కావడానికి ఎంత కాలం పడుతుంది? రూ.2వేల కోట్లు మాత్రమే ఇప్పుడు ఖర్చు పెడితే ఇంకా రూ.23వేల కోట్లు ఎలా ఖర్చు పెడతారు? డబ్బు కంటే ముఖ్యంగా మీకు రోడ్ మ్యాప్ చాలా అవసరం, చిత్తశుద్ధి చాలా అవసరం. ఎందుకంటే ఇది యావత్ రాష్ట్రానికి అవసరం ఉన్న ప్రాజెక్టు కనుక ఆ ప్రాజెక్టుని తీసుకోవాలనే మీ ఆలోచనని అభినందిస్తూ, మంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి ఖచ్చితంగా సరైన రీతిలో దీనిపై స్పందించాలని కోరుతున్నాను.

విద్యుత్ సమస్య ఉన్న మాట నిజమే. అయితే మనకున్న సమస్య - పవర్ కెపాసిటీస్ అందుబాటులో లేక కాదు. మన తెలంగాణ రాష్ట్రానికి చాలినంత ఉత్పత్తి సామర్థ్యం ఉంది. సరిపడ బొగ్గు, గ్యాస్ అందుబాటులో లేకపోవడం అసలు సమస్య. ఉత్పత్తి సామర్థ్యం ఉండి కూడా విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే కాదు, ఇంకా చాలా ఉన్నాయి. ఒకవేళ గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టులకు సరిపడ గ్యాస్ లభిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ - రెండు రాష్ట్రాలకు విద్యుత్ సమస్య అన్నది లేకుండా పోతుంది. వీటన్నంటిని దృష్టిలో పెట్టుకుని శ్రీమతి సోనియా గాంధీ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలోనే ఉమ్మడి రాష్ట్ర ఉత్పత్తిలో 56శాతం తెలంగాణాకి దక్కేలా తగు చర్యలు తీసుకున్నారు. ఊరకే గత ప్రభుత్వం మీద విమర్శలు చేయడం కాకుండా 1600 మెగావాట్ల కృష్ణపట్నం విద్యుత్ ప్రాజెక్టు సత్వరమే పూర్తి అయ్యేలా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. భూపాల్‌పల్లి, సింగరేణి విద్యుత్ ప్రాజెక్టులు వెంటనే పూర్తయ్యేలా సమర్థవంతంగా చర్యలు

రైతు రుణాల మాఫీకి మొదటి విడతగా రూ.2250కోట్లు మాత్రమే కేటాయించారు. అసలు మొత్తం రైతు రుణాలు ఎన్ని ఉన్నాయి? వచ్చే మూడేళ్లలో మిగతా విడతలు చెల్లిస్తారా? అంటే మీరు మాఫీ చేసే పంట రుణాలు రూ.17వేల కోట్లని అర్థం అవుతోంది. 2008లో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా రైతుల రుణాలు మాఫీ చేసింది. అప్పుడు లిమిట్ లేదు. టోటల్ ఎమౌంట్ రూ. 90వేల కోట్లు మాఫీ చేశారు. అప్పుడు వాళ్లు బ్యాంకర్స్‌తో చర్చించి ఒక నిర్ణయానికి వచ్చి లోన్స్ ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. Government of India has taken care of it. మీరు లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తామన్నారు కాబట్టి మీరు బ్యాంకర్స్‌తో మాట్లాడి, అంత వరకు రైతులను ఇబ్బంది పెట్టకుండా, ఆ లక్ష రూపాయల వరకు ప్రభుత్వం తరఫున వచ్చినట్లుగా మీరు బ్యాంకర్స్‌తో ఒక అగ్రిమెంటుకు వస్తే తక్షణమే చెల్లించిన వారవుతారు. మీకు మంచి పేరు వస్తుందని మనవి చేస్తున్నాను. ఎవరైతే రుణాలు కట్టేశారో, ఎవరికైతే రుణ మాఫీ వర్తించలేదో, అటువంటి వారికి ప్రతి కుటుంబానికి, ప్రతి

ఎకౌంటుకి రూ.5వేలు ప్రోత్సాహకరంగా ఆరోజు మేము 2008లో కాంగ్రెస్ హయాంలో ఇవ్వడం జరిగింది.

హౌసింగ్ విషయానికి వస్తే – టూ బెడ్ రూమ్ హౌస్ అన్నారు. హౌసింగులో ఎలోకేషన్ చాలా తక్కువగా ఉంది. ప్రత్యేకంగా కె.సి.ఆర్. గారు కన్న కల ఈ టూ బెడ్ రూమ్ హౌస్ అని, ఆయన స్వయానా ఇది తన బ్రెయిన్ ఛైల్డ్ అని చెప్పారు కాబట్టి దీనికి ఎక్కువ కేటాయింపులు చేసి, సత్వరమే ప్రారంభించి, ఒక సముచితమైన సంఖ్యలో ఇళ్లు నిర్మించడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

కమతాల ఏకీకరణ అన్నారు. ఏ రైతులకు చేస్తారు, ఎలా చేస్తారు? దీనికి ఎలాంటి కేటాయింపులు చేయలేదు. మరేవిధంగా చేస్తారు? కోళ్ల పరిశ్రమకి వ్యవసాయ హోదా ఇస్తామని ప్రకటించారు. అలాంటప్పుడు వ్యవసాయానికి ఇచ్చినట్లుగా దీనికి ఎందుకు ఉచిత విద్యుత్‌ని ప్రకటించలేదు? విద్యుత్ విషయంలో సబ్సిడీలు అందించాలని నిర్ణయించామన్నారు. ఆ సబ్సిడీ ఎంత? కోళ్ల పరిశ్రమకి ఉచిత విద్యుత్‌ని ఇవ్వనపుడు దానికి వ్యవసాయ హోదా ఇచ్చి ఏమి ప్రయోజనం? దేశీయ కోళ్ల పెంపకం – ఇది తెలంగాణ కల్చర్, దీన్ని కె.సి.ఆర్. గారు బాగా డిసైడ్ చేశారు. దీన్ని రాష్ట్రంలో ప్రోత్సహిస్తామని సియం గారు ఇంతకు ముందే చెప్పారు. కానీ బడ్జెటులో ఆ ప్రస్తావనే లేదు.

అధ్యక్షా, నేను దురుద్దేశ్యంతో చెప్పడం కాదు, వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాను. బడ్జెట్ విషయానికి వస్తే – ఇది నిజంగా బడ్జెటా? అనే ఆశ్చర్యం కలుగుతోంది. అందులో తెలంగాణ రాష్ట్ర తొలి బడ్జెటంటే అసలే నమ్మబుద్ధి కావడం లేదు. అన్నీ తప్పుడు లెక్కలే, అన్నీ కాకి లెక్కలే. తప్పుదారి పట్టించే విధంగా ఉన్నాయి. గణాంకాల గారడీతో అభివృద్ధి సాధ్యం కాదు. పది నెలల కాలంలో రూ.21720కోట్లు గ్రాంట్-ఇన్-ఎయిడ్ క్రింద వస్తాయని మీరు ఊహించుకోవడం, దేని ఆధారంగా అంచనా వేశారో నాకైతే అర్థం కావడం లేదు. సమైక్య రాష్ట్రంలో 2012-13లో యాక్చువల్ గ్రాంట్స్ రూ.7853కోట్లు వచ్చాయి. 2013-14లో రూ. 8991కోట్లు వచ్చాయి. పది జిల్లాల తెలంగాణ రాష్ట్రానికి రూ.21720కోట్లు, అందులో పది నెలల కాలానికే ఎలా వస్తాయో, దేని ఆధారంగా లెక్క కట్టారో మీరే చెప్పాలి. పోనీ ఈ ఐదు నెలల కాలంలో యాక్చువల్ గ్రాంట్స్ ఎన్ని వచ్చాయి? దాన్ని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అత్యాశతో రాసుకోవడానికి ఇది కరపత్రం కాదు, ఇది బడ్జెట్. దీనికి వాస్తవికత ఉండవలసిన అవసరం ఉంది. ఎంత లేదన్నా కనీసం రూ.15వేలకోట్లు లెక్కకి మించి రాసుకున్నట్లు అర్థమవుతోంది.

ట్యాక్స్ అండ్ నాన్‌ట్యాక్స్ రెవెన్యూల విషయానికి వస్తే – పది నెలల కాలానికి రూ.48602కోట్ల రాబడిని చూపించారు. ఇది కూడా గారడే. 31-10-2014కల్లా నాకు తెలిసి మొత్తం ఐదు నెలల్లో ట్యాక్స్ అండ్ నాన్‌ట్యాక్స్ రెవెన్యూ రూ.15వేల కోట్లకి మించి లేదనే మాటని మనవి చేస్తున్నాను. ఎంత బాగా కృషిచేసినా అనుకున్న ఐదు నెలల్లో రూ.25వేల కోట్ల వరకు రాబడి వస్తుందేమో గానీ అంత కంటె ఎక్కువ వచ్చే అవకాశం కనబడడం లేదు. ఆశావహ దృక్పథంతో ఆలోచించినా ట్యాక్స్ అండ్ నాన్‌ట్యాక్స్ రెవెన్యూస్ రూ.40వేల కోట్లు ఖచ్చితంగా మించదు. అంటే మీరు బడ్జెటులో చూపించిన దాని కన్నా రూ.8వేల కోట్ల తేడా ఉంది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే – రూ.17399కోట్ల ఫిస్కల్ డెఫిసిట్ చూపించడం, పది నెలల కాలానికి ఇంత మొత్తం అప్పులు తీసుకోవడం ఎలా సాధ్యం? మీ లెక్కల ప్రకారమే ఇది జియస్‌డిపిలో 4.79శాతం. You cannot draw more than 3% unless there are special reasons, Government of India, Reserve Bank of India permission ఇస్తే తప్ప డ్రా చేయడానికి వీలు లేదు. 4.79 శాతం ఎలా లెక్క వేశారో తెలియదు. ఎందుకంటే యఫ్‌ఆర్‌బియం యాక్ట్ ప్రకారం 3 % కి మించి అప్పులు చేయడానికి వీలులేదు. విపత్కరమైన పరిస్థితులుంటే then you can make a request to the Government of India, వాళ్లు ఒప్పుకుంటే తీసుకోవచ్చు. మరి రాష్ట్రంలో అంత దుర్భరమైన పరిస్థితులున్నాయా? లేకపోతే కేంద్రం నుంచి అలాంటి అనుమతులు సాధించారా? అలాంటి ఉత్తర్వులు ఏవైనా మీదగ్గర ఉన్నాయా? నాకు తెలిసి రూ.10987కోట్లకి మించి మీరు అప్పు చేయలేరు. ఈ రకంగా కూడా మీరు రూ.7వేల కోట్లు అధికంగా చూపించారు. వీటన్నింటినీ గమనిస్తే – రూ.30వేల కోట్ల రుణాలను లేనివి ఉన్నట్లుగా, రానివి వచ్చినట్లుగా చూపించారు. జనరల్ గ్రాంట్-ఇన్-ఎయిడ్‌లో రూ.15 వేల కోట్లు, ట్యాక్స్ అండ్ నాన్‌ట్యాక్స్ రెవెన్యూస్‌లో రూ.8వేల కోట్లు, బారోయింగ్‌లో రూ.7వేల కోట్లు – ఇది అంకెల గారడీ కాదా? నిజాలు తెలిసీ అబద్ధాలు చెప్పడం కాదా? వాటన్నింటి ఫలితం ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మీద పడుతుంది. దాని వల్ల రాష్ట్రం ముందుకు పోతుందా, వెనక్కి పోతుందా మీరు ఆలోచించాలి. సమైక్య రాష్ట్రంలో 12నెలల కాలానికి, 2013-14లో రూ.42185కోట్ల ప్రణాళికవ్యయం చేస్తే, పది జిల్లాల తెలంగాణాలో పది నెలల కాలంలో రూ.42 వేలకోట్ల

ప్రణాళికవ్యయాన్ని అంచనా వేయడం సమ్మశక్యంగా ఉందా? ఎవరైనా నమ్ముతారా? అసలు మీరు ఏమి చేస్తున్నారో తెలియకుండా చేస్తున్నారా లేక అంకెల గారడీలో సిద్ధహస్తులైన వారేమైనా సలహాలు ఇచ్చారా? ఎందుకంటే, ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ మినిస్టర్ రూ.28830కోట్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్ చూపించారు. మీరు కూడా అదే బాటలో నడిస్తే తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడతారనే మాటని మనవి చేస్తున్నాను. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ - రెండు రాష్ట్రాల బడ్జెట్లలో చూపించిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ రెండూ కలిపితే రూ.50వేల కోట్లు దాటుతుంది. నిజానికి 2012-13లో ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం వచ్చిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.7853కోట్లు కాగా, 2013-14లో రూ.8991కోట్లు మాత్రమే. మరి వీటిని కాకి లెక్కలనకపోతే ఇంకేమనాలి అధ్యక్షా! తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో, ఇద్దరు చంద్రుల నేతృత్వంలో రెండు రాష్ట్రాల బడ్జెట్లతో కలిపి రూ.172168కోట్ల రెవెన్యూ రాబడులను చూపించారు. సమైక్య రాష్ట్రంగా ఉన్నపుడు 2013-14లో ఇదే రెవెన్యూ రాబడులు రూ.110కోట్లు, అంటే ఇద్దరూ కలిసి రూ.62వేల కోట్లు ఎక్కువగా చూపించారు. ఒకే ఒక్క సంవత్సరంలో ప్రపంచంలో ఎక్కడైనా రెవెన్యూ రాబడి 60శాతం పైగా ఉంటుందా? అని మిమ్మలను అడుగుతున్నాను.అందుకే ఇది అసలు బడ్జెటే కాదని అంటున్నాం. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా, రానిది వచ్చినట్లుగా కనికట్టు, గారడీ, మాయలు చేయడం కరెక్టు కాదు.

లక్షలాది మంది నిరుద్యోగ యువకులు, విద్యార్థులు ఎంతో ఆశగా ఎదురు చూసిన బడ్జెటు ఈ రకంగా నిరాశాజనకంగా ఉండడం నిజంగా దురదృష్టం . నిజాయితీ లేని ఈ బడ్జెటుపై చర్చించడం కూడా అనవసరం. ఏ ఆర్థికమంత్రైనా అంకెల గారడీ చేయడం సహజమే. మన ఆర్థిక మంత్రి ఎన్నికల గారడీతోబాటు ఆశల గారడీ కూడా చేశారు. అందరినీ బురిడీ కొట్టించే సాహసం చేశారు. ఇది కరెక్టు కాదు. టెక్నికల్‌గా బడ్జెటులో ఉండవలసినవన్నీ ఉన్నాయి. కానీ ప్రాక్టికల్‌గా చూస్తే మాత్రం ఏమీ లేవు. చిత్తశుద్ధి లేదు, పారదర్శకత లేదు, లాజిక్ లేదు, రీజనింగ్ లేదు. లక్ష్యాలకు కేటాయింపులకు మధ్య సమతుల్యం లేదు. చాలా వాటికి అసలు కేటాయింపులే లేవు. వందల మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా, నాలుగు కోట్ల ప్రజలు సమిష్టిగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి బడ్జెటులో ఉద్యమ స్ఫూర్తి లేదు. ఆర్థిక వేగం లేదు. నిజాయితీ లేదు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చలేనపుడు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచలేపుడు ప్రభుత్వాలకు ఏమి అర్థం ఉంటుంది? ప్రజలు మీకు అందించిన బంగారు తెలంగాణాని మీరు రత్నాల తెలంగాణ చేస్తారని ఆశపడుతుంటే మీరేమో తెలంగాణ తల్లి కన్నీరు పెట్టే విధంగా చేస్తున్నారనే విషయాన్ని చాలా బాధతో తెలియజేస్తున్నాను. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ రాష్ట్ర తొలి బడ్జెటు ఇంత పేలవంగా, తప్పుల తడికగా, నిరాశాజనకంగా ఉండడం నిజంగా చాలా బాధాకరం . నిజాయితీ లేని ప్రభుత్వాల జాబితాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేరే పరిస్థితి రాకుండా ఉండడానికి తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తూ, ఎవరు బాధ్యులో తెలుసుకుని, ఆత్మపరిశీలన చేసుకుని, దీన్ని సరిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉందనే మాటని మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: థ్యాంక్యూ సార్. ఇప్పుడు పాతూరి సుధాకర్ రెడ్డి గారు బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి: అధ్యక్షా, నాపేరు పాతూరి సుధాకర్ రెడ్డి. మెదక్, నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసన పరిషత్ సభ్యునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. చాలా గర్వంగా అనిపిస్తోంది. ఎన్నో పోరాటాలు నిర్వహించి, 1969లో ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా, ఆరోజు పోరాటాన్ని చూసి, హైదరాబాదులో మారుమూల ప్రాంతమంతా కూడా తిరిగి, ఆరోజు చెన్నారెడ్డి గారి నాయకత్వాన తెలంగాణ కావాలనే కాంక్షతో పోరాటాలు నిర్వహించి, చివరికి శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారి నేతృత్వంలో తెలంగాణా సాధించినందుకు ఎంతో గర్వపడుతున్నాను.

అధ్యక్షా, మరొక విషయం ఏమంటే - ఆరోజు నిజాం ప్రభువు ఇదే హాల్‌లో , వారి ఆధిపత్యంలో సభ జరుగుతుంటే, ఆరోజు కొలువు తీరిన సభ్యులు 30మంది ఉన్నారట . ఈరోజు సభ కొలువు తీరుతుంటే మీ నేతృత్వంలో, మీ అధ్యక్షతన మేము 36మంది సభ్యులం మీకు అండగా ఉంటామనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

పోరాటాలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులను సంయుక్తపరిచి, ఆనాడు సకల జనుల సమ్మెకి నాయకత్వం వహించి, తెలంగాణ వచ్చేంత వరకు తెగించి పోరాటం చేసి, మీరు మాకు ఈరోజు సభలో అధ్యక్షత వహిస్తున్నందుకు మాటలు రావడం లేదు. ఉద్వేగంలో ఏమి మాట్లాడాలో తెలియడం లేదు అధ్యక్షా! మామూలు ఉద్యోగంలో చేరిన మీరు ఈరోజు ఈ శాసన పరిషత్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించడం మాకెంతో గర్వంగా ఉందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

మొదటి నుంచి మేమందరమూ ఊహించినట్లుగా ఈ సభలో ప్రత్యేకంగా నేను ఒక సాధారణ ఉపాధ్యాయునిగా ఇంత ఘనమైన, గౌర ప్రతిష్టలు కలిగిన సభలో మాట్లాడే అవకాశం కలుగుతుందని భావించలేదు. ప్రత్యేకంగా ఒక మామూలు వ్యక్తి, కరీంనగర్ జిల్లా, జమ్మికుంట ప్రాంతంలో జన్మించిన సాధారణమైన వ్యక్తి, మోటకొట్టి నీళ్లు తెచ్చిన వ్యక్తి, యాతం తోడి నీళ్లు తీసుకొచ్చిన వ్యక్తి మా ఈటల రాజేంద్రన్న. ప్రప్రథమంగా ఒక మహత్తరమైన బడ్జెటును ప్రవేశపెట్టారు. ఇది ప్రజల బడ్జెటే శీనన్నా! ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించిన బడ్జెటు ఇది. సాధారణ జనం ఏదైతే కోరుతున్నారో దానికి అనుగుణంగా బడ్జెటు కావాలనే ఆకాంక్షతో రూపొందించబడిన బడ్జెటు ఇది. ఈ సభలో ఎవరు ప్రసంగించారో మీకు తెలుసు. ఘన్‌పూర్‌లో పుట్టిన దళిత కుటుంబానికి చెందిన బిడ్డ మా రాజన్న. ఆ రాజన్న ఈరోజు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, బడ్జెటు ప్రసంగం చేస్తున్నపుడు వారి భాషలో, యాసలో మాట్లాడుతుంటే మాకు ఉద్వేగం కలిగింది. అబ్బ, రాజన్నంటే రాజన్నే అని అనిపించింది. ప్రసంగం అంతా కూడా ఈ బడ్జెటులో పొందుపరిచినందుకు ఎంతో సంతోషించామనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

గతంలో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ఉండేది. అందులో మన తెలంగాణ మార్క్ కనబడలేదు. ఆ తెలంగాణ మార్క్ కనబడేటట్లుగా, ఆవిధంగా కేటాయింపులు ఉండేలా ఈ బడ్జెట్ రూపకల్పన చేశారు. మా శీనన్న జాప్యం అవుతోంది, జాప్యం అవుతోందన్నారు. తెలంగాణ బడ్జెట్ ఎలా వుండాలనే విషయం మీద గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఎంతో మంది నిపుణులతో ఆలోచన చేసి, ఏవిధంగా ప్రజల బడ్జెట్ ఉండాలో ఆలోచన చేసి రూపకల్పన చేయబడిన బడ్జెటు ఇది. మనకి ఏమేవి ప్రాధాన్యతలున్నాయో వాటిల్లో ఒక్క అంశం కూడా పొల్లు పోకుండా అన్నింటినీ పొందుపరిచారు. కేటాయింపులు సరిగా జరగలేదనే మాట చెప్పారు. మనకున్న వనరులను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా రూపకల్పన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. నిజానికి మనమందరమూ కలలు కంటూ వచ్చాం . ఎందుకంటే అత్యంత సంపన్న కుటుంబానికి చెందిన నిజాం కాలం నాటి పరిపాలన ఇప్పటికీ కూడా గుర్తుకు వస్తోంది. బడ్జెటులో ఈరోజు వ్యవసాయ రంగానికి సుమారు రూ.5వేల కోట్ల పైచిలుకు కేటాయించడం జరిగింది. వ్యవసాయ రంగానికి చెందిన రైతు బిడ్డ మా పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు. వారి ప్రాధాన్యతలను వివరించి వాటిని బడ్జెటులో రూపొందించడం జరిగింది. ఏ రకంగా చేస్తే వ్యవసాయం జర లాభసాటిగా ఉంటుందో రైతులను చైతన్యపరిచేలా, ఆ నమూనాలో ఉండే విధంగా ఇందులో పొందుపరచడం జరిగింది.

1.00 ప. | శ్రీ పాతూరి సుధాకరరెడ్డి: దానిలో ఒక విషయాన్ని మనం గమనిస్తే, వ్యవసాయ రంగంలో మొట్టమొదటి నుంచి తెలంగాణ ప్రాంతం అంతా కూడా మెట్ట ప్రాంతం. ఇవన్నీ కూడా సారవంతమైన భూములు. ఆరోజుల్లో శివరాంపల్లి నుండి మొదలుకొని కొత్తూరు వరకు అన్నీ కూడా ద్రాక్ష తోటలు ఉండేవి. కానీ, ఇప్పుడు అవన్నీ కూడా కొట్టివేసి ఒక్క పంట కూడా పండనటువంటి పరిస్థితులున్నాయి. అందుగురించి గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఆర్థిక మంత్రి గారు బాగా ఆలోచన చేసి, పట్టణ పరిసర ప్రాంతాల్లోని వెయ్యి ఎకరాల్లో మనందరం ఊహించనటువంటి రీతిగా విదేశాల్లోకి కూరగాయలు పంపించినట్లయితే ఎక్కువ గిట్టుబాటు ఉంటుందనే విషయాన్ని గమనించి గ్రీన్ ఫామ్ హౌజ్ పథకాన్ని ప్రవేశ పెట్టినటువంటిది మా ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా ఈ సంవత్సరం కరువు-కాటకాలతో సాగునీరు తక్కువగా ఉన్నందున ఉన్న నీరు ఎలా సద్వినియోగం చేయాలనే సంకల్పంతో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అగ్రికల్చర్ చేసుకునే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఎంతో సారవంతమైన భూములన్నింటిలో హార్టికల్చర్‌ను అభివృద్ధి పరిచే రీతిగా దానికి రావలసినటువంటి సబ్సిడీలను బడ్జెట్‌లో పొందుపరచినట్లుగా తెలియజేయడం జరిగింది. గతంలో మాదిరిగా పాత పద్ధతులు ఉన్నట్లయితే వ్యవసాయానికి అందరూ దూరం అవుతారనే ఆలోచనతో అలా కాకుండా దాన్ని మెకానిజంగా మార్చాలనే సంకల్పంతో అటువంటి అగ్రికల్చర్ పనిముట్లు కొనుగోలు చేయడానికి సబ్సిడీ ఇచ్చేటువంటి సౌకర్యం మా బడ్జెట్‌లో ఉన్నటువంటి విషయాన్ని తెలియజేస్తున్నాను.

విద్యుత్ విషయానికి వస్తే, ఎన్నికల సందర్భంలో కూడా తెలంగాణ వచ్చాక విద్యుత్ కష్టాలుంటాయని మొదటి నుండి దాదాపుగా 85 సమావేశాల్లో రైతులకు ధైర్యంగా మా ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగా ప్రజలు కూడా గమనించారు. మనం ఎన్ని మాటలు చెప్పినా ఈరోజు ప్రజల్లో మాత్రం వారి ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా విద్యుత్ కష్టం ఉంటుందని వారు తెలుసుకున్నటువంటి విషయాన్ని నేను తెలియజేస్తున్నాను. మన దగ్గర జెన్కో ప్రాజెక్టు ఏదైతో ఉన్నదో దానికి కావాల్సినటువంటి సబ్సిడీని బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. ఈరోజు మనకు కేవలం జల మరియు థర్మల్ విద్యుత్ మాత్రమే లభించే అవకాశం ఉన్నది. ఈ సంవత్సరం జల విద్యుత్‌ను ఉచితంగా పొందేందుకు అవకాశం లేదు.

బొగ్గుతో థర్మల్ విద్యుత్ తయారవుతుంది. కానీ, మనకున్నటువంటి బొగ్గునంతా కూడా సీమాంధ్రకు తరలించినటువంటి విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాబట్టి, ఈరోజు బొగ్గు లేనటువంటి పరిస్థితులున్నాయి. థర్మల్ ప్రాజెక్టుతో విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకొందామంటే, బొగ్గు కొరత ఏర్పడే పరిస్థితి ఉంది. కాబట్టి ఆ విధమైనటువంటి విద్యుత్ కష్టాలున్నాయనే మాట ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో ఇదే సభలో ప్రప్రథమంగా మా రైతులకు భీమా సౌకర్యం లేదు, నాలుగు సంవత్సరాల నుండి మా పంటలు ఎండిపోతున్నాయి, మా పంటలకు సరైన గిట్టుబాటు ధర రావడం లేదు. కాబట్టి మా వ్యవసాయం అంతా కూడా కుంటుబడి పోయిందని, మాకు ఉన్నటువంటి వనరులు దెబ్బతిన్నాయని చెబుతూ, మాకు సబ్సిడీ రూపంలో ఇన్సురెన్స్ ద్వారా ఇన్‌పుట్ సబ్సిడీ రావాలంటే ఒక్క పైస ఇవ్వంపో అనే మాట ఇప్పటికీ చెవుల్లో గిర్రు, గిర్రు మంటుంది. కాబట్టి ఆ మాటలకు అనుగుణంగానే మా రాష్ట్రప్రభుత్వం రాగానే ప్రప్రథమంగా రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో రూ.425కోట్లను ఇన్‌పుట్‌సబ్సిడీ రూపంలో ఇచ్చినటువంటి ఘనత మా ప్రభుత్వానిదే అన్న విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి (మైకు లేకుండా) : వాస్తవం మాట్లాడండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : (బాన్సువాడ) అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఎం. రంగారెడ్డి గారు చెప్పిన దానికి, బహుశా వారికి తెలిసి ఉండవచ్చు. గత ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి గారైన శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు 2009 నుండి 2014 వరకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. నీలం తుఫాను వస్తే రూ.890కోట్లు అక్కడ ఇచ్చుకున్నారు. వడగండ్లవానతో పంటలు నష్టపోయినటువంటి తెలంగాణ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని వారిని అనేకసార్లు అడగడం జరిగింది. శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి గారి దగ్గరకు వెళ్లాం. వారి దగ్గరకు వెళితే అతను గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లమన్నారు. దానితో శాసనసభ సమావేశాలు జరుగుతుంటే ముఖ్యమంత్రి గారి కార్యాలయం ఎదుట కూర్చొని ధర్నా చేస్తే, మా ముందు నుంచి వెళ్లిపోయారు గానీ, మమ్మల్ని పలకరించలేదు. 2009 నుండి 2014 వరకు దాదాపు 12.45లక్షల మంది రైతులకు 13లక్షల ఎకరాల్లో రూ.480కోట్లు పెండింగ్ ఉంటే ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారికి చెప్పి వారు పదవీ బాధ్యతలు స్వీకరించిన తరవాత వెంటనే ఫైలు తెప్పించుకొని సంతకం చేసి ఈ రైతులందరికీ కూడా ఆయొక్క నిధులను వారియొక్క ఖాతాల్లో జమ చేయడం జరిగింది. అంతకంటె ముందు ఒక్క పైసాకు కూడా సంతకం పెట్టలేదు. అప్పుడు మేం చెప్పింది అంతా అరణ్య రోదనే అయింది గాని, ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. ఈ రూ.480కోట్లు ఇచ్చింది కూడా టిఆర్ఎస్ ప్రభుత్వమే. అదే విధంగా నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ రైతులకు సంబంధించి ఎర్రజొన్నల విషయమై బకాయిలు పెండింగ్ ఉంటే, ఒక్క క్వింటాలుకు రూ.340/- ఇవ్వాల్సి ఉంటే, అవి ఇవ్వకపోయేసరికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చినటువంటి హామీ ప్రకారంగా రూ.11.50కోట్లు కూడా ఈ ప్రభుత్వమే ఈ ముఖ్యమంత్రి గారే ఇచ్చినటువంటి విషయాన్ని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి సభ్యులు ప్రసంగం చేసేప్పుడు అబద్ధాలనే పదాలను వాడకూడదు, ఆ పదాన్ని తొలగిస్తున్నాను. దాని స్థానంలో సత్య దూరం అనే పదాన్ని వాడాల్సిందిగా సభ్యులందరినీ రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : సభ్యులు శ్రీ ఎం. రంగారెడ్డి గారు లేవనెత్తిన అంశానికి, గౌరవ మంత్రి వర్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు సమాధానమిచ్చారు. వారు అజిటేషన్ చేసిన మాట వాస్తవమే, ముఖ్యమంత్రి గారి కార్యాలయం ముందు ధర్నా చేసిన మాట వాస్తవమే. అది ప్రతిపక్షాల పని. ఇప్పుడు కూడా మీరు మా మాట వింటె మేము చేయం. లేకుంటె మేము చేయాల్సి వస్తుంది. అయినంత మాత్రాన ఏం సాధించాం. ప్రభుత్వంలో ఉండి అఫీషియల్‌గా వారు తెలుసుకునే విషయాలు వారు తెలుసుకుంటూనే ఉంటారు. ప్రతిపక్షాలు అజిటేషన్స్ చేస్తాయి. కానీ, చివరగా ఇరు ప్రాంతాలకు ఇచ్చింది మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వమే. వట్టి తెలంగాణాకే కాదు, ఇరు ప్రాంతాలకు కూడా ఇచ్చింది. ప్రభుత్వం అనేది it's a continuous process, కొన్ని నిర్ణయాలు నడుస్తున్న ప్రభుత్వం తీసుకున్నప్పటికీ, తరవాత వచ్చే ప్రభుత్వం implementation చేస్తుంది. ఇన్ని foundation stones వేస్తున్నారు. ఇవన్నీ మీరు సాంక్షన్ చేసినవేనా? కనుక ఇది continuous process, ఎవరు ప్రభుత్వంలో ఉంటే వారు పనులు చేస్తారు.

ఇప్పుడు గ్రామీణాభివృద్ధి శాఖ శ్రీ కె.తారక రామారావు గారిది. శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి మరియు శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్యాబినెట్‌లో నేను స్వయానా రెండు సార్లు చేశాను. డిఆర్‌డిఏ పిడిలకు ఉన్న గౌరవం మంత్రికి ఉండదు. ఎందుకంటే నేరుగా వారు చెక్స్ ఇస్తారు. ప్రతి రోజు వారితోనే అతడు ఉంటాడు. అయితే మీరు

చెక్‌లు ఇచ్చిన మాట వాస్తవం. దానికి ఎవరు ఏమి తప్పు పట్టడం లేదు. క్రెడిట్ అంతా మేమే తీసుకుంటామని అనడం లేదు. చేసింది మేము, పంచిపెట్టింది మీరు. అంతే తేడా.

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, శ్రీ డి. శ్రీనివాస్ గారికి నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మీరన్నది కరెక్ట్ సార్. Institution is permanent, individual is not అనేది కరెక్ట్. ఖచ్చితంగా వ్యవస్థ శాశ్వతం తప్ప, వ్యక్తులు కాదు, అది వాస్తవం. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు చెప్పిన దానికి ఉదాహరణగా నా నియోజక వర్గం నుండి ఒకటి చెబుతాను. నేను శాసనసభ్యుడిగా తొలిసారిగా ఎన్నికైంది 2009లో, 2009 నుండి 2014 వరకు నా శాసనసభ నియోజక వర్గమైన సిరిసిల్లా నియోజక వర్గంలో దాదాపు వరుసగా నాలుగు సంవత్సరాల పాటు వడగండ్ల వానలు పడ్డాయి. ప్రతి సందర్భంలో జరిగిందేమంటే మేము వెళ్లి వడగండ్ల వాన పడ్డ చోట రైతులను పరామర్శించడం ఆ లెక్కలు తీయడం. లెక్కలు తీసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం జరిగింది. 2013వ సంవత్సరం వరకు కూడా ప్రభుత్వం నివేదికలు తెప్పించుకుందీ కానీ, 2009 నుండి 2013 వరకు ఒక్క పైసా కూడా పరిహారం ఇవ్వలేదు. అవన్నీ కూడా పేరుకుపోయాయి.

ఆ సందర్భంగానే ఆనాడు నీలం, జెల్ తుఫాను వచ్చి మొత్తం రాష్ట్రవ్యాప్తంగా అటు ఆంధ్రాలో ఇటు తెలంగాణాలో ఇబ్బంది కలిగిన పరిస్థితుల్లో ఆనాడు శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉంటే, వారిని అడిగాము. అయ్యా ముఖ్యమంత్రి గారు మీరు ప్రాంతాల మధ్య వివక్ష చూపించవద్దు మీరు స్పందించాలని అడిగితే అక్కడ, ఆంధ్రాలో దాదాపు రూ.800కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. కానీ తెలంగాణాలోని కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ జిల్లాలో ఎక్కడా కూడా ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. దానికి నా నియోజక వర్గమే ఉదాహరణ. అయితే, మేము చెప్పేదల్లా ఒక్కటే, గడచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.450కోట్లు రైతులకు ఏవైతే బకాయి పడ్డదో, ఇవ్వాల్సి ఉండెనో వాటి గురించి ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వం నివేదికలు తెప్పించుకుంది తప్ప, వాటి గురించి స్పందించలేదు. ఆంధ్రాలో ఇచ్చారు తప్ప, తెలంగాణాలో ఇవ్వలేదు. ఈరోజు ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రిగారైన శ్రీ కె.చంద్రశేఖర రావు గారు ఆనాడు ఉద్యమ నాయకుడిగా డిమాండ్ చేసినా కూడా స్పందిచలేదు. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకటే జి.ఓ.లో గత కాలంలో బకాయిలుగా ఉన్నటువంటి రూ.480కోట్లు ఒకేసారి విడుదల చేసిన మాట వాస్తవం.

ఇంకొక విషయం అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో ఎర్రజొన్న రైతులు ఆందోళనలు చేస్తుంటే, వారి ప్రభుత్వం ఆనాడు రైతుల మీద కాల్పులు జరిపించింది. అదే రైతులకు రూ.11.92కోట్లను ఈ ప్రభుత్వం ఆ బకాయిలను చెల్లించిందని సగర్వంగా తెలియజేస్తున్నాను. వ్యక్తులు శాశ్వతం కాదు, వ్యవస్థ శాశ్వతం అన్నదానికి ఒప్పుకుంటాం. వారి ప్రభుత్వం నాలుగేళ్లుగా తొక్కి పెట్టిన బకాయిలను ఇవ్వకుండా సతాయించిన మొండి బకాయిలను ఈ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే చెల్లించి ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని చెప్పిందని మా సభ్యుడు చెబుతున్నారు. అది గమనించాలని వారిని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, రైతులకు భరోసా ఇచ్చే ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వమనే మాట చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలు. ఎందుకంటే మేము రాగానే ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద రూ.480కోట్లు ఇచ్చాం. అదేవిధంగా ఎర్రజొన్న బకాయిలను చెల్లించడం జరిగింది. అవే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేనంత రీతిగా, గతంలో ఇచ్చినటువంటి రైతు రుణాల మాఫీ ఏదైతే ఉన్నదో వాటిని కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసింది. ఇప్పుడు మాత్రం మా హయాంలో ఎవ్వరూ చేయనంతగా ప్రప్రథమంగా ఎవ్వరూ ఇవ్వనటువంటి రీతిగా, మన భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎవ్వరూ చేయనటువంటి రీతిగా రైతులకు లక్షలోపు ఉన్నటువంటి రుణాలను రూ.4,250కోట్ల నిధులను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినటువంటి ప్రభుత్వం, మా ప్రభుత్వమని ఘంటాపథంగా చెబుతున్నాను. ఇంకా మూడు విడతలు, మూడు సంవత్సరాల్లో చెల్లిస్తామనే విషయం చెబుతున్నాం.

మా మిత్రుడు శ్రీ అరికెల నర్సారెడ్డి గారికి చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో తోటి ప్రభుత్వం ఉన్నది. ఆ ప్రభుత్వం రైతులకు ఒక్క పైసైనా ఇచ్చి ఆదుకుందా అని అడుగుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి (మైకు లేకుండా) : మీరెంత చేశారో, దానికన్న ఎక్కువగానే అక్కడి ప్రభుత్వం వారు చేశారు తప్ప, మీరు గొప్పలు చెప్పుకుంటే ఇక్కడ వినడానికి ఎవరు సిద్ధంగా లేరు. మీరు రూ.4,250కోట్లు ఇస్తే దానికి 25శాతం ఎక్కువగానే వారు జమ చేశారు. వారు కూడా ఇస్తున్నారు. నా పేరు వచ్చింది కాబట్టి నేను మాట్లాడడం జరిగింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : గతంలో ఎన్నికల సందర్భంగా చెప్పినటువంటి హామీలు ఏమిటంటే, ఎవరైతే పంట రుణాలు బ్యాంకుల నుండి తీసుకున్నారో, ఆ రుణాలన్ని మాఫీ చేస్తామనే మాట

చెప్పాం. కానీ, రైతుల యొక్క కష్టాలను గమనించినటువంటి మా ముఖ్యమంత్రి గారు కేవలం పంట రుణాలనే కాకుండా బంగారం కుదువబెట్టినటువంటి రుణాలను కూడా మాఫీ చేసినటువంటి ఘనత మా ప్రభుత్వానిది. మొన్న ఆదిలాబాద్‌లో సోయా విత్తనాలు మొలకెత్తలేదంటే తిరిగి విత్తనాలు ఇచ్చినటువంటి ఘనత కూడా మా ప్రభుత్వానిదే. అదే విధంగా మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కొరకు రూ.400కోట్లు ఇచ్చినటువంటి ఘనత మా ప్రభుత్వానిదే. తెలంగాణ రైతాంగం కొరకు ఏ ప్రాంతంలో ఏ పంట పండిస్తే లాభసాటిగా ఉంటుందనే విషయమై భూసార పరీక్షలు నిర్వహించి, పరీక్షల ఆధారంగా వారందరికీ సరైన గిట్టుబాటు ధర లభించే విధంగా సరైన పంటలు వేసుకునే విధంగా ఏర్పాటు చేసుకొనే సౌకర్యం కలుగజేస్తున్నాం.

తెలంగాణ రాష్ట్రంలో బీదరికం ఉండొద్దని ఎస్సీ/ఎస్టీల కొరకు, అలమటిస్తున్న దళితులను ఉద్ధరించాలనే ఉద్దేశ్యంతో మూడు ఎకరాలు ఇచ్చినటువంటి ఉదంతం ఆనాటి నుండి ఈనాటి వరకు వింటూనే ఉన్నాం తప్ప, ఒక్కనాడన్నా దళితులకు భూమి ఇచ్చినటువంటి ఉదంతం ఉందా? అధ్యక్షా. మీరే ఆలోచన చేయండి. ఎందుకొరకంటే, వ్యవసాయంలో బాగా మెలకువలు తెలిసినటువంటి దళితులు వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో మా ప్రభుత్వం దళితులకి మూడెకరాల భూమిని ఇస్తామని చెప్పాం. అందుకనే ఆగష్టు 15వ తేదీన గోల్కొండ సాక్షిగా మూడెకరాల స్థలం ఇచ్చామనే మాట తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నది. ఇంకా నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాము. ఏదైనా గ్రామంలో ఎస్సీ/ఎస్టీలు వ్యవసాయ నైపుణ్యం కలిగి ఉండి వారు భూమి లేకుండా ఉన్నట్లయితే, ప్రభుత్వ భూములు లేకున్నప్పటికీ ప్రైవేటు భూములు కొనుగోలు చేసైనా వారిని ఆదుకోవాలనే సంకల్పంతో వారికి ఈ బడ్జెట్‌లో నిధులను కేటాయించడం జరిగింది.

1.20 మ. ఇదే కాకుండా, ఎస్సీలకు కొత్తగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి పథకం. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ పథకం గురించి ఆలోచించలేదు. మేము కూడా ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలంటే చాలా భయంతో ఉండే పరిస్థితి ఉండేది. అందుకొరకు, ఆ విషయాన్ని మా ముఖ్యమంత్రి గారు గమనించి ఎవరైతే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సిక్కు మతస్థులున్నారో వారి ఆడపిల్లల యొక్క పెళ్లిళ్లను జరిపించే బాధ్యత మా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుంది. దానికనుగుణంగా ఒక్కొక్క ఆడపిల్ల పెళ్లికి రూ.51,000/లను ఇచ్చే కార్యక్రమాన్ని ఈ బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. ఎందుకంటే ప్రతిపక్షనాయకులకు ఈ ప్రభుత్వం చేసే మంచి పనులు కనపడడం లేదు. ఎల్.ఓ.పి గారు మాట్లాడుతూ ప్రభుత్వం చేసే మంచి పనులన్నింటికి మేము సహకరిస్తామని అన్నారు. ఇన్ని కార్యక్రమాలున్నాయి.

ఈరోజు విద్యుత్తు విషయంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి గతంలో విద్యుత్తుకు సంబంధించిన ఎన్ని ప్రాజెక్టులు ఆంధ్రాకు తరలిపోయాయో మీకు తెలుసు. ఇక్కడున్న బొగ్గును ఏ విధంగా తీసుకుపోయారో అనే విషయం మీకు తెలుసు. కాని, ఇప్పుడు నాణ్యమైన విద్యుత్తు రావాలంటే కేవలం గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల ద్వారానే నాణ్యమైన విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. అదే విధంగా, సూర్యరశ్మి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు ద్వారానే నాణ్యమైన విద్యుత్తు లభించే అవకాశం ఉంటుందని భావించి ఆ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి పాలమూరు జిల్లాలో సోలార్ ఎనర్జీని ఉత్పత్తి చేసే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఘనత మా తెలంగాణ ప్రభుత్వానిదేననే విషయాన్ని కూడా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మరొక విషయం, ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ అంకెల గారడీ అని చెప్పడం జరిగింది. అంకెల గారడీ చేసే ప్రభుత్వం కాదు మాది. ఇది నికార్సైన బడ్జెట్. నాకు మొదట నుండి బడ్జెట్ అంటే కూడా తెలియకపోయేది. నేను మలేషియాకు ట్రైనింగ్ కోసం వెళ్లాను. అక్కడ బడ్జెట్ మీద మంచి ప్రసంగం చేసి రాబడి ఎలా ఉంటుంది, పోకడ ఎలా ఉంటుందనే దాని మీద బాగా తర్ఫీదు పొందాను.

అందుకొరకే, ఎల్ఓపీ గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మనకు పన్నుల ద్వారా రూ.35,000 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేయడం జరిగింది. అదే విధంగా, కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్నుల నుండి రాష్ట్ర వాటా దాదాపు రూ.9,749కోట్లు అంచనా వేయడం జరిగింది. అదే విధంగా గనులు, అడవులు, మినరల్స్ ద్వారా వచ్చేది రూ.13,242 కోట్లుగా అంచనా వేయడం జరిగింది.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, సుధాకర్‌రెడ్డిగారు తెలంగాణ రాష్ట్రసమితి సభ్యునిగా మాట్లాడుతున్నాడా లేక ఆర్థికశాఖ మంత్రిగా జవాబు చెబుతున్నాడా అనేది నాకు అర్థం కావడం లేదు. ఎందుకంటే, సీక్రెట్‌గా ఉండవలసిన ఫిగర్స్ కూడా ఆయన చెబుతున్నాడు. We are free to talk anything. That is our democratic right. ప్రశ్నలు అడిగే హక్కు మీకున్నది, మాకున్నది. ఈ బడ్జెట్‌లో నేను రెండు, మూడు ప్రశ్నలడిగాను. వాటిని కూడా నేను మీకు పంపించాను. వాటికి జవాబును ఆర్థికశాఖామంత్రిగారు ఇవ్వాలి.

ఆయన ఇచ్చినపుడు దానికి మేము క్లారిఫికేషన్‌ను అడుగుతాము. కానీ, సభ్యులు మధ్యలో జవాబులిస్తే దానికి ట్రుచ్చిజ్జీడఉండదు. కనుక సభ్యులు ఎలా మాట్లాడాలో ఆ విధంగా మాట్లాడాలి. మీరు మమ్మల్ని క్రిటిసైజ్ చేసినా మాకు ఎటువంటి బాధ ఉండదు. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రయత్నాలు మీరు చేయండి.

శ్రీ కె. యాదవరెడ్డి : అధ్యక్షా, కంటెంట్సులో తప్పు లేదు. శ్రీనివాస్‌గారు ఇలా అంటున్నారని అనడం ఆయన మానుకుంటే సరిపోతుంది.

శ్రీ పాతూరి సుధాకరరెడ్డి: అధ్యక్షా, ఇంతవరకూ వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడం జరిగింది. దాని తరువాత మా ముఖ్యమంత్రిగారి స్వప్నం కె.జి. నుంచి పి.జి. దాకా ఉచిత విద్య. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే మంచి విద్యను అందించాలనే భావనతో మా ముఖ్యమంత్రిగారున్నారు. దానికి అనుగుణంగానే విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రూ.10,956కోట్లను ఈనాడు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అందులో ప్రధానంగా, ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఉండాలనే ఉద్దేశ్యంతో రూ. 9,335.13 కోట్లు కేటాయించే అవకాశం కలిగింది. అదేవిధంగా ఉన్నతవిద్యలో ఈరోజు మన రాజన్న ఇచ్చిన లెక్కలలో డ్రాపవుట్స్ రేట్ కూడా తెలంగాణ ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని నిరూపించడానికిఉంది.

తెలంగాణ ప్రాంతంలోని పిల్లలు బడికి దూరం అవుతున్నారు, వారు దూరం కాకుండా ఉండడానికి తగిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందనే విషయం కూడా బడ్జెట్ ప్రసంగంలో పొందుపరచడం జరిగింది. ఎందుకంటే, పూర్వపు రోజుల్లోనేను కూడా గమనించాను. మా ఊరిలో ఎవరైనా బడికి పోకపోతే మాత్రం స్కూల్‌లోని ఉపాధ్యాయుడు వెంటనే చప్రాసీని పిలిచి, ఏమయ్యా, అవతల ఉన్న రామయ్య పిల్లవాడు స్కూలుకు ఎందుకు రావడం లేదు, ఈ పాతూరు క్రిష్ణయ్య కొడుకు ఎందుకు రావడం లేదు అనే రీతిగా పిల్లలను పిలిపించుకొని మాట్లాడే విధానం మనందరికి తెలుసు. అటువంటి రీతిగా నేడు డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి లేక నివారించడానికి ఈ ప్రభుత్వం ఈరోజు ఎన్నో చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అందుకొరకే ప్రాథమిక విద్య అత్యంత ప్రాధాన్యం ఉండే రంగం కాబట్టి దాదాపు రూ.10,000కోట్లు విద్యాశాఖ ఖర్చు పెట్టే అవకాశం వచ్చింది. ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను సద్వినియోగం చేసుకునే రీతిగా ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నాం. ఈరోజు పాఠ్య పుస్తకాలను కూడా మార్చడం జరుగుతోంది. అదే విధంగా, పరీక్షల సంస్కరణలను కూడా తీసుకువచ్చి మంచి ఫలితాలు కలిగిన రాష్ట్రంగా రూపకల్పన చేయడానికి ప్రయత్నం జరుగుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఉదయమే కె జి టు పి జి అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి ఉచితంగా నాణ్యమైన విద్యను నిర్భందంగా అందించాలనే ఒక ప్రయత్నం చేస్తున్నాం. కాబట్టి ఆ పథకం న భూతో న భవిష్యత్ అన్న రీతిగా ఉండాలి కాబట్టి బాగా సమాలోచనలు చేస్తున్నాం. అందుకొరకే పెద్ద, పెద్ద విద్యావేత్తలతో సమాలోచనలు చేస్తున్నాము. విదేశాలలో ఉండేటటువంటి వారితో కూడా సంప్రదింపులు చేసే అవకాశం ఉన్నది.

గతంలో జరిగిన విషయం నాకు జ్ఞాపకం వస్తుంది, స్వర్గీయ శ్రీ ఎన్.టి రామారావు గారు శ్రీ కోనేరు రామకృష్ణారావు గారి అధ్యక్షతన ఒక కమిటీని వేసి విద్యా శాఖలో సంస్కరణలను తీసుకురావాలని ప్రయత్నం చేశారు. అదే మాదిరిగా ఇప్పుడు మా చంద్రశేఖరరావు గారు కూడా కెజి టు పిజీ వరకు ఉచిత విద్యను నిర్భంధంగా నాణ్యమైన విద్యను అందించాలనే తలంపుతోటి ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్నామనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, ఎస్సీల కొరకు కొన్ని విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగింది. ఈరోజు కల్యాణ లక్ష్మి అనే పథకంలో ఎస్సీల కొరకు రూ.150కోట్లను విడుదల చేసి ఈ సంవత్సరం నవంబర్ నుండే పెళ్లీడు కలిగిన ఆడపిల్లలు ఎవరైతే పెళ్లి చేసుకుంటున్నారో, ఎస్సీలకు రూ.150కోట్లు, ఎస్టీలకు రూ.80కోట్లు, మైనార్టీలకు రూ.100కోట్లు చెల్లించే అవకాశం కల్పించాము.

1.30 ప.

ఇటువంటి వినూత్నమైన, విప్లవాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం యొక్క ఆలోచన ఉండాలి. మేము ప్రతిపక్షనాయకులను మొదటినుం ఒక్కటే కోరుతున్నాము, మీరంతా కలిసి వచ్చినట్లయితే మీరన్నట్లు తెలంగాణను, బంగారు తెలంగాణగా మాత్రమే కాదు, పజాల తెలంగాణగా మార్చాలనే భావన మాలో ఉన్నదనే విషయాన్ని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా, సాంకేతిక విద్య మరియు ఉన్నత విద్యారంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు రావాలి. గతంలో కూడా మనమంతా చూశాము. సాంకేతిక విద్యారంగంలో కొన్ని

లోటుపాట్లుండడం వల్ల నేడు సరైన వొకేషనల్ విద్యను అందించలేకపోతున్నాము. దానిపై మా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వృత్తివిద్యను పాఠశాల స్థాయి నుంచే ప్రారంభించినట్లయితే విద్యార్థులు మెట్రిక్యులేషన్‌కు చేరుకునేసరికి వారివారి వృత్తుల్లో ప్రావీణ్యతను సంపాదించడానికి అవకాశముంటుంది. మా ప్రభుత్వం చేసే విద్యా సంస్కరణల్లో ఈ అంశం కూడా ఒక భాగమని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను. సాంకేతిక విద్య కొరకు సుమారు రూ. 333 కోట్లు నేడు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్‌కు సంబంధించి కేవలం ఒక సంస్థ మాత్రమే మన రాష్ట్రంలోని బాసరలో ఉంది. బాసరలో ఉన్న ఆ విద్యా సంస్థను గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల మన తెలంగాణలో ఉన్న విద్యార్థులు ఆగమాగమయ్యే పరిస్థితి వచ్చింది. బాసరలో ఉన్న ఆ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఆ విద్యా సంస్థ నిర్వహణ ఏ విధంగా జరుగుతుందనే విషయాలను తెలుసుకోవడం కోసం విద్యాశాఖ మంత్రిగారితోపాటు మేము స్వయంగా బాసరలో ఉన్న ఆ విద్యాసంస్థను ఈ మధ్యనే సందర్శించడం జరిగింది. ఆ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా నిధులను బడ్జెట్‌లో కేటాయించడం జరుగుతుందని వారికి భరోసా ఇచ్చిన మాటను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆ సంస్థకోసం సుమారు రూ. 119.63 కోట్లు, పాలిటెక్నిక్ సంస్థలను పటిష్టపరచడానికి రూ. 100 కోట్లు ఖర్చు చేస్తున్నామనే విషయాన్ని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ క్రింద ఇంటర్ విద్యను మరియు పాలిటెక్నిక్ సంస్థలను పటిష్టపరచడానికి ఇతోధికమైన సహాయం అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తమరిద్వారా నేను సభకు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగింది కానీ వాటికి సరైన నిధులను కేటాయించలేదు. నేను ఎన్నో సంవత్సరాల నుంచి చూశాను, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సుమారు రూ. 170 కోట్లు కేటాయించిన ఘనత కేవలం మా ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. నేను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లినపుడల్లా, 'సార్, మాకు గ్రాంట్లు లేవు, జీతాలు లేవు, మేము నానా అవస్థలు పడుతున్నాము' అనే మాటను వారు చెబుతూ వచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బోధించే ప్రొఫెసర్లకు, బోధనేతర సిబ్బందికి ఎటువంటి సమస్యలు లేకుండా, వారికి స్వతంత్ర ప్రతిపత్తి జరిగేవిధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ. 170 కోట్లు కేటాయించడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మరొక విశ్వవిద్యాలయం కాకతీయ విశ్వవిద్యాలయం. ఆ విశ్వవిద్యాలయానికి రూ.47.88కోట్లు రిలీజ్ చేస్తున్నాము. డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయానికి రూ.5.74కోట్లు, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి రూ.10కోట్లు, తెలుగు విశ్వవిద్యాలయానికి రూ.6.75కోట్లు, ద్రవిడ విశ్వవిద్యాలయానికి రూ.3.22కోట్లు, తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ.24.16కోట్లు, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి రూ.19.16కోట్లు, శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ.12.41కోట్లు, పాలమూరు విశ్వవిద్యాలయానికి రూ.8.94 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం ఎన్నడైనా చూశారా? విశ్వవిద్యాలయాలను పటిష్టపరిచి, నాణ్యమైన విద్యను అందించి తద్వారా విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలను కల్పించాలనే తలంపుతో మా ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు ఇంత బడ్జెట్‌ను కేటాయించడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

ఇటువంటి కార్యక్రమాలేకాక నేడు చెరువుల గురించి కూడా ప్రస్తావించవలసిన అవసరముంది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్ననే చత్తీస్‌గఢ్ రాష్ట్రం వెళ్లినపుడు 12 మరియు 13వ శతాబ్దం, కాకతీయులనాటి కాలంలో చెరువులయొక్క పునరుద్ధరణ ఎలా ఉండేదనే విషయం ఆ ప్రాంతంవారికి తెలియజేస్తే, వారు కూడా స్పందించి ఆ విధంగానే చేయాలనే తలంపు వారికి కలిగింది.

అందుకొరకు నేడు చెరువులను పునరుద్ధరించడం కోసం సుమారు 9 వేల చెరువులను రూ. 2 వేల కోట్లతో పునరుద్ధరణ చేస్తున్నాము. ఆ రోజుల్లో మేము ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్కరం చొప్పున స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలను నిర్వహించి కాలువలు త్రవ్విన ఉదంతం నాకు జ్ఞాపకం వస్తోంది. మా ఇరిగేషన్‌శాఖ మంత్రి, శ్రీ హరీష్‌రావుగారు చెబుతూ వస్తున్నారు, "ఎవరైతే స్వచ్ఛందంగా చెరువుల పూడికను తీయించుకుని, ఆ మట్టినంతా వారివారి పొలాలకు పంపించుకుంటారో, ఆ విధంగా స్వచ్ఛందంగా ముందుకు ఎవరైతే వస్తారో వారి పేరును ఆ చెరువుకు పెడతామనే" మాటలు ఆ రోజులను గుర్తుకు తెస్తున్నాయని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అందుకొరకు నేడు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం వస్తోంది. తద్వారా రైతులకు భరోసా కలుగుతుంది. చెరువుల పునరుద్ధరణ జరుగుతుందనే ఆశతో రైతులంతా ఎదురుచూస్తున్నారు. ఈ డిసెంబరు నెల నుంచి వచ్చే సంవత్సరం

మే నెల వరకూ ఈ కార్యక్రమం ఆటంకం లేకుండా కొనసాగుతుంది. దీనిలో ఎటువంటి అవినీతి జరగడానికి ఆస్కారం లేదు. అవినీతి లేకుండా, ఆశ్రిత పక్షపాతం మచ్చుకు కనపడకుండా సరైన టెండర్ విధానం ద్వారా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని మేము చేపడుతున్నాము.

అంతేగాక, పాలమూరు జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు లాంటి ప్రాజెక్టులను ఎన్నో సంవత్సరాలనుంచి ఊరిస్తూ వస్తున్నారు. కానీ, మా ప్రభుత్వ హయాంలో ఆ ప్రాజెక్టులన్నీ సస్యశ్యామలం చేసి జలకళతో నిండే విధంగా జూరాల నుంచి పాకాలకు ప్రాజెక్టు నిర్మాణాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేయాలనే సంకల్పంతో ఆ ప్రాజెక్టులకు బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది.

ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. అందుకొరకే, మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలనే సంకల్పంతో రూ. 100 కోట్లు ఖర్చుచేస్తున్నాము. కేవలం 459 మంది అమరవీరులను మాత్రమే ప్రభుత్వ అధికారులు గుర్తించారు. వారికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఇచ్చినట్లయితే రూ. 45.9 కోట్లు మాత్రమే ఖర్చవుతుంది. ఇంకా రూ. 50 కోట్లకు పైగా నిధులు మిగిలే అవకాశముంది. ఇంకా ఎవరైనా గుర్తించబడని అమరులుంటే వారి కుటుంబాలను కూడా మా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. తెలంగాణ సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరుల కోసం రూ. 100 కోట్లను కేటాయించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను సభ దృష్టికి తమరిద్వారా తీసుకువస్తున్నాను.

మా గ్రామంలోనే చూసినట్లయితే, గుక్కెడు మంచి నీటి కోసం మహిళలు బిందెను పట్టుకుని కిలోమీటరు దూరం పైగా వెళ్లడం జరుగుతోంది. మహిళలెవరూ ఆ విధంగా బిందెను ఎత్తుకుని మంచి నీటికోసం కిలోమీటర్ల దూరం వెళ్లరాదనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు వాటర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. గుజరాత్ రాష్ట్రం వెళ్లి అక్కడున్న పరిస్థితులను చూసిరమ్మని చాలామంది చెప్పారు. కాబట్టి, మా పంచాయితీరాజ్ శాఖామంత్రి గుజరాత్ రాష్ట్రాన్ని పర్యటించి వస్తే, అక్కడ ఒక్కటే పాయింట్ ద్వారా నీటి పంపిణీ జరుగుతోంది. కానీ, మన రాష్ట్రంలో సుమారు 26 పాయింట్లు ద్వారా నీటిపంపిణీ చేసి ప్రతి ఇంటికీ నల్లాల ద్వారా నీటిపంపిణీ చేసే విధంగా ఒక పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత మా తెలంగాణ ప్రభుత్వానిదే అనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

ఈ సంవత్సరంలో ప్రవేశపెట్టిన వివిధ పథకాలను స్పృశించాలనే ఉద్దేశ్యంతో, మాప్రభుత్వ విధానం ఏమిటో ప్రజలకు తెలియాలనే సంకల్పంతో అన్ని అంశాలకు తగురీతిగా బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తూ వచ్చాము. ఈ సంవత్సరం వాటర్‌గ్రిడ్ కొరకు రూ. 2 వేలకోట్లు ప్రతిపాదిస్తున్నాము. కాబట్టి దీనికనుగుణంగానే ఎక్కడెక్కడ పాయింట్లు పెట్టాలి, ఎక్కడ నుంచి నీటిని తీసుకురావాలనే విషయంలో ప్రాథమికమైన సర్వే పూర్తవుతుంది. కేవలం ఈ వాటర్ గ్రిడ్ ద్వారా మాత్రమేకాక ఏవైతే నీటి పారుదల సౌకర్యం ఉండే ప్రాజెక్టులున్నాయో ఆ ప్రాజెక్టులలో పది శాతం నీటిని కూడా నేడు త్రాగునీటికి ఉపయోగించే ఘనత మాప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్న ప్రజలున్నారు. వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో అక్కడకి క్రిష్ణానీటిని తీసుకువచ్చి, ఆ నీటిని శుద్ధిచేసి ప్రజలకు అందించాలని మేము ఆలోచిస్తున్నాము.

రంగారెడ్డి మరియు మెదక్ ప్రాంతమంతా పారిశ్రామిక ప్రాంతం కాబట్టి ఆ జిల్లాల్లో ఉన్న నీరంతా కలుషితమై విషంగా మారే పరిస్థితి వచ్చింది. కాబట్టి ఆ ప్రాంతాల్లో నివసించే గ్రామస్తులందరికీ వాటర్‌గ్రిడ్ ద్వారా నీటిసరఫరా చేస్తామని ఈ సందర్భంగా తమరిద్వారా నేను సభకు తెలియజేస్తున్నాను.

పంటరుణాల మాఫీ విషయం గురించి కూడా గతంలోనే స్పష్టంగా తెలియజేయడం జరిగింది. చివరగా, సంక్షేమ రంగం విషయానికి వస్తే, ప్రపంచంలో ఎక్కడైనా ఉన్నదో లేదో తెలియదుగానీ మారాష్ట్రంలో మాత్రం సంక్షేమ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులన్నీ కూడా ఆ రంగానికే కేటాయించే పరిస్థితిని తీసుకురావడం జరిగింది. తెలంగాణ ప్రాంతం ఎస్.సి., ఎస్.టి.,బి.సి. మరియు మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతం. మన రాష్ట్రంలో ఎస్.సి.లు 15.4 శాతం మంది ఉన్నారు. వారంతా పేదరికంలో మగ్గుతున్నారు కాబట్టి వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో కొన్ని విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి వారి సంక్షేమం కోసం ఒక పథకాన్ని అమలు చేయడానికి సుమారు రూ. 1000 కోట్లు ప్రతిపాదిస్తున్నామనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను. వారికి ఒక్కొక్కరికి మూడెకరాల స్థలం ఇచ్చే ఈ పథకానికి ఈ సంవత్సరం రూ. 1000 కోట్లు కేటాయిస్తున్నాము. రాబోయే 5 సంవత్సరాలలో రూ. 50 వేలకోట్లు ఖర్చు చేసి దళితుల్లో ఒక్కరు కూడా బీదరికంతో మగ్గడానికి వీలులేని రీతిగా వారంతా ధనవంతులు

అయ్యే విధంగా ప్రణాళిక రూపకల్పన చేస్తున్నామనే విషయాన్ని తమరిద్వారా నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఎస్.టి.ల విషయంలో వారి జనాభా శాతానికి అనుగుణంగా ఎస్.టి.సబ్‌ప్లాన్ ద్వారా నిధులను కేటాయించడం జరుగుతుంది. ఎస్.టి.లు నేడు 9.34 శాతం మంది మన రాష్ట్రంలో ఉన్నారు. వారికి రావలసిన వాటా ప్రకారం ఎస్.సి.సబ్‌ప్లాన్ క్రింద రూ. 7,579.45 కోట్లు, ఎస్.టి.సబ్‌ప్లాన్ క్రింద రూ. 4,559.84 కోట్లు కేటాయించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

'మా బి.సి.నాయకుడు ఛైర్మన్ అయ్యారు కానీ మాకేమి చేశారు' అనే మాటను చాలామంది అంటున్నారు. అందుకొరకే, బి.సి.లను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో జనాభాలో 45 శాతం ఉన్న బి.సి.ల అభివృద్ధి కొరకు ప్లాన్, నాన్‌ప్లాన్ వ్యయం క్రింద రూ. 2,022 కోట్లు కేటాయించిన ఘనత కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. జనాభాలో 14 శాతంగా ఉన్న మైనారిటీలను ఆదుకోవడం కోసం రూ. 1,030 కోట్లు కేటాయించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

మహిళల భద్రత విషయంలో, మొన్ననే ఢిల్లీలో, నిన్ననే ఇఫ్లూ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో కూడా మహిళలపై జరుగుతున్న అకృత్యాల గురించి చూసినాము. అటువంటి అకృత్యాలు తెలంగాణ రాష్ట్రంలో జరగకుండా, ప్రత్యేకంగా హైదరాబాదు నగరం విశ్వనగరంగా రూపకల్పన జరుగుతోంది కాబట్టి అన్ని దేశాల ప్రజలు హైదరాబాదు వైపు చూస్తూ ఉంటారు కాబట్టి హైదరాబాదులో మహిళలకు రక్షణ ఉంటుందనే రీతిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే, ప్రత్యేకంగా శ్రీమతి పూనం మాలకొండయ్యగారి అధ్యక్షతన మహిళల భద్రతకోసం ఒక కమిటీని నియమించడం జరిగింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫారసులన్నింటినీ ఆచరణలో పెట్టడానికి విశేషమైన కార్యక్రమాలను రూపొందించడం జరుగుతోంది. ఆర్.టి.సి. బస్సులలో వారికి రక్షణను కల్పిస్తున్నాము. కేవలం హైదరాబాదులోనే కాక, జిల్లాల్లో కూడా మహిళలకు రక్షణ కల్పించే విధంగా షి టీమ్స్‌ను ఏర్పాటు చేసిన ఘనత నేడు ఎక్కడైనా ఉన్నదా అని సభ్యులంతా గమనించవలసిందిగా నేను తమరిద్వారా కోరుతున్నాను. ఆ షి టీమ్స్‌ను ఏర్పాటు చేయడం వల్ల మహిళలకు నేడు భరోసా వచ్చింది. కాబట్టి, మా రాష్ట్రప్రభుత్వం మహిళల భద్రత కోసం ఇటువంటి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటోంది. భవిష్యత్తులో మహిళల భద్రత కోసం మరిన్ని చర్యలు తీసుకుంటుందని నేను సభకు తెలియజేస్తున్నాను.

ఎవరూ ఊహించని రీతిలో 'ఆసరా' పథకాన్ని ప్రవేశపెట్టాము. వృద్ధులు మరియు వితంతువులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో, వారి కాళ్లమీద వారు నిలబడాలనే సంకల్పంతో నెలకు రూ.1000 లు ఇచ్చే పథకాన్ని తీసుకువచ్చాము. వికలాంగులకు కూడా సుమారు రూ.1500 లు ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టాము. అనేకమంది చేతివృత్తులవారు, వెనుకబడిన తరగతులకు చెందినవారు, గ్రామీణ ప్రాంతాల్లో బి.డి.కార్మికులు ఉన్నారు. పెన్షన్ పథకం ద్వారా వారిని కూడా ఆదుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను. వృద్ధులు మరియు వితంతువుల పెన్షన్ల కోసం రూ.1,315 కోట్లు, వికలాంగుల కొరకు రూ.77 కోట్లు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

వైద్యం విషయానికి వస్తే, రాబోయే రోజుల్లో ప్రతి జిల్లా ప్రధాన కేంద్రంలో ఉండే జిల్లా ఆసుపత్రిని నిమ్స్ ఆసుపత్రి తరహాలో అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేయబోతున్నాము. ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించడమే ప్రధాన కర్తవ్యంగా భావించి ఆసుపత్రులన్నింటినీ బలోపేతం చేయాలనే సంకల్పంతో రూ. 2,282.86 కోట్లు నేటి బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

గతంలో ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1,277.39 కోట్లు మాత్రమే కేటాయించింది. మేము దానిని రివైజ్ చేసి రూ. 2,282.86 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అంటే, సుమారు 130 శాతం నిధులను అధికంగా ప్రజలకు వైద్యంకోసం కేటాయించిన ఘనత మా తెలంగాణ ప్రభుత్వానిదే అని తమరిద్వారా నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పద్మశాలీ కులస్తులంతా పవర్‌లూమ్ కార్మికులుగా పనిచేస్తున్నారు. వారు గతంలో కొన్ని రుణాలను తీసుకోవడం జరిగింది. వారిని కూడా ఆదుకోవడం కోసం రూ. 1 లక్ష లోపు ఉన్న రుణాలన్నీ మాఫీ చేయడం జరుగుతుందని బడ్జెట్ ప్రసంగంలో పొందుపర్చడం జరిగింది.

చిన్న, మధ్యతరహా పట్టణాలన్నీ మంచి అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో రూ. 374.73 కోట్లు ఖర్చు చేస్తున్నట్లుగా బడ్జెట్‌లో పొందుపర్చడం జరిగింది. అంతేగాక, జిల్లాలనుంచి హైదరాబాదు నగరం వచ్చే అన్ని రహదారులను నాలుగులైన్ల రహదారులుగా మార్చాలని, రహదారులన్నీ అద్దం మాదిరిగా కనిపించే విధంగా రాబోయే రెండు సంవత్సరాలలో రూ. 10 వేల కోట్లతో ఆ రహదారులను నిర్మించడం జరుగుతుందని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రస్తుత సంవత్సరంలో వాటి కోసం రూ. 4 వేల కోట్లు కేటాయిస్తున్నాము.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ఆదుకోవడానికి మరియు బలోపేతం చేయడానికి సుమారు రూ. 250 కోట్లు నేడు

విడుదల చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తమరిద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. మొత్తం రూ. 400 కోట్లు ఖర్చుచేసి తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థకు వెయ్యి కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

మరొక విషయం, వర్షాలు ఎక్కువగా పడుతూండడం, అడవులు ఎక్కువగా ఉండడం మన బాల్యంలో మనమంతా చూశాము. అడవులు ఎక్కువగా ఉండడం వల్ల అప్పట్లో వర్షాలు బాగా కురిసేవి. గత 60 సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న ప్రభుత్వాల వల్ల ఎక్కడా కూడా అడవులు లేకుండా పోయాయి. అందుకొరకే, వర్షాలు కూడా లేకుండా పోయాయి. 'హరిత హారం' అనే పేరుతో తెలంగాణలో పచ్చదనాన్ని పెంచేందుకు వచ్చే నాలుగు సంవత్సరాలలో 230 కోట్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నాము.

ఈ పథకం కోసం రూ. 300 కోట్లతో కార్పస్ ఫండ్‌ను ప్రతిపాదిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకూ ఫారెస్ట్ కాలేజి లేదు. హైదరాబాదు, వరంగల్, ఖమ్మం మరియు మహబూబ్‌నగర్ జిల్లాల్లో అడవి ఉన్నప్పటికీ కూడా ఒక్క ఫారెస్ట్ కాలేజి కూడా లేదు. కాబట్టి, ఈ సంవత్సరం ఫారెస్ట్ కాలేజి కొరకు బడ్జెట్‌లో రూ. 10 కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

1.50 మ. అదే విధంగా, సాంస్కృతికవైభవం మా తెలంగాణ రాష్ట్రానికి వచ్చిందంటే అది ఆటపాటలతో వచ్చింది. ఈరోజు కళాకారుల వైభవాన్ని తలచుకుంటే, అది ఎంత చెప్పినా తక్కువే. వారందరినీ సరైన రీతిలో ప్రోత్సహించాలనే సంకల్పంతో వరంగల్ మరియు హైదరాబాదులలో తెలంగాణ కళా భవనాలను ఏర్పాటు చేసుకుంటున్న విషయాన్ని మీకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. వరంగల్‌లో కాళోజీ సాంస్కృతిక కేంద్రానికి రూ.17కోట్లు ప్రతిపాదిస్తున్నాం. హైదరాబాదులో గల ఇందిరాపార్కులో 11 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తెలంగాణ కళా భవన్‌ని నిర్మించాలని నిర్ణయించిన విషయాన్ని మీకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ సాంస్కృతిక సారథి అనే ఒక కొత్త పథకం ద్వారా సుమారు రూ. 11కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

మనం ఎక్కడికి వెళ్లినా చూశాం. శ్రీ వేంకటేశ్వరస్వామి మహిమ ఉన్న తిరుపతి-తిరుమల అభివృద్ధి చూశాం, దుర్గమ్మ తల్లి గుడి ఉన్న విజయవాడ అభివృద్ధి చూశాం అలాగే శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి ఉండే విశాఖజిల్లా, సింహాచలం అభివృద్ధి చూశాం. ఆ దేవాలయాలన్నీ ఏవిధంగా అభివృద్ధి చెందాయో చూశాం . కానీ మన ప్రాంతంలో ఒక్క గుడి కూడా అభివృద్ధి చెందలేదు. అందుకే మన తెలంగాణాలో ప్రతిష్ఠాత్మకమైన యాదగిరిగుట్ట గురించి ఆలోచన చేసిన ప్రభుత్వం మాది. టిటిడి తరహాలో యాదగిరిగుట్టను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అక్కడ 400ల ఎకరాలలో నృసింహ అభయారణ్యం పేరుతో పార్కులను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని తీసుకుంటున్నాం. ఈ దేవాలయానికి సంబంధించి ఈ బడ్జెటులో రూ.100 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

ఇక గృహ నిర్మాణం విషయానికి వస్తే – ఒక వినూత్నమైన రీతిలో ప్రతి ఇంట్లో రెండు పడక గదులు, ఒక కిచెన్, ఒక హాల్, ఒక టాయిలెట్ ఉండే గృహ నిర్మాణ కార్యక్రమం చేశాం . ఒక్కొక్క ఇంటికీ రూ.3.5లక్షలను కేటాయించాం. ఈ సంవత్సరం బడ్జెటులో దానికి రూ.1000కోట్లు ప్రతిపాదించాం. ఈరోజు విద్యుత్ రాయితీకి సుమారు రూ.3వేల కోట్లు ఖర్చు పెట్టాం . అధ్యక్షా, ఎన్ని విషయాలని చెప్పాలి, టైము సరిపోవడం లేదు. ఎంత చెప్పినా కూడా ఒడవని పుస్తకం ఇది. ఒక వినూత్నమైన రీతిలో బడ్జెటును రూపొందించడం జరిగింది.

అధ్యక్షా, ఉద్యోగుల విషయం మీకు తెలియంది కాదు. మీరే ఉద్యోగ సంఘ నాయకులుగా ఉంటూ వచ్చారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తెలంగాణ ఉద్యోగులందరికీ ఇన్సెంటివ్ ఇంక్రిమెంటు ఇస్తామని చెప్పడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు ఆగస్టులో ఉద్యోగులకు ఇంక్రిమెంటు ఇచ్చాం, సెప్టెంబరులో డి.ఏ. ఇచ్చాం, అక్టోబర్‌లో హెల్త్ కార్డులు ఇచ్చాం. నెల నెలా ఈవిధంగా ఉద్యోగులకు ఇస్తూ వచ్చాం. ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఇది. భవిష్యత్తులో ఉద్యోగుల సదుపాయాలను మెరుగుపరిచే చర్యలు తీసుకుంటాం. వచ్చే పిఆర్‌సి పరిస్థితి చూస్తే – ఇదేమి పిఆర్‌సి అని ఉద్యోగులు ఆశ్చర్యపోయే పరిస్థితి ఉంటుంది. ముక్కున వేలు వేసుకునే పరిస్థితి ఉంటుంది. గతంలో ఇచ్చిన ఫిట్‌మెంటుతో – ఇప్పుడు ఇవ్వబోయే ఫిట్‌మెంటును పోల్చుకుంటే అబ్బా ఇంత బాగా ఇచ్చారని అబ్బురపడిపోయే పరిస్థితి ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్: నవంబర్10, 2014న ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 1.55p.m. to meet again at 10.00 a.m. on Monday, 10th November, 2014.)

* * *